క్లుప్తంగా

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

చిలప్‌చెడ్‌(నర్సాపూర్‌): మండల పరిధిలోని శీలాంపల్లి గ్రామంలో ఆదివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ వినోదరెడ్డి, సర్పంచ్ కవితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామానికి రూ. 14 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే నాణ్యత లోపాలు లేకుండా పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు ముకుందరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న రాజేందర్‌రెడ్డి

చిలప్‌చెడ్‌(నర్సాపూర్‌): అనారోగ్యానికి గురై వైద్య చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్న ఓ వ్యక్తి బీఆర్‌ఎస్‌ యూత్‌ నాయకుడు ఎల్లయ్యగారి రాజేందర్‌రెడ్డి ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. వివరాల్లోకి వెళితే మండలంలోని శీలాంపల్లి గ్రామానికి దూదేకుల బాబూమియా గత కొద్ది కాలం క్రితం అనారోగ్యానికి గురయ్యాడు. వైద్యం చేయించుకోలేని పేదరికంలో ఉన్న బాబూమియాకు రాజేందర్‌రెడ్డి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భగవంత్‌రెడ్డి, రాజిరెడ్డి, భూపాల్‌రెడ్డి, పాపయ్య, సాయిరెడ్డి, అంజిరెడ్డి, మానిక్యరెడ్డి, ప్రవీణ్‌, రాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మూలమంత్ర హోమం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్‌): ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి చెందిన చాకరిమెట్లలో నూతనంగా ప్రతిష్ఠించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామతారక మూలమంత్ర హోమం కొనసాగుతోంది. ఆదివారం వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ దాత దశరథ్‌రెడ్డి పలువురు భక్తులు సన్మానించారు. ఈ నెల 30 వరకు మూలమంత్ర హోమం పూర్తవుతుందని, అదే రోజు సీతారామ కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఫౌండర్‌, చైర్మన్‌ ఆంజనేయశర్మ, ఈఓ శ్రీనివాస్‌ తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కుల పంపిణీ



చెక్కు అందిస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్‌): మండలంలోని వెల్మకన్న గ్రామానికి చెందిన భూమయ్యకు రూ. 16వేలు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు మంజూరు కావడంతో ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా లబ్ధిదారుడికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవిసాగర్‌, రమణ, అశోక్‌, నారాయణ పాల్గొన్నారు. దీంతో పాటు ధర్మాసాగర్‌లో కుమ్మరి మమతకు రూ. 23వేలు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కు మంజూరు కావడంతో సర్పంచ్‌ శాగ ఆశమ్మ పంపిణీ చేశారు.

గిరివికాసం పథకంలో 12 బోర్లు మంజూరు



పీర్యతండాలో బోరు వేస్తున్న దృశ్యం

కౌడిపల్లి(నర్సాపూర్‌): గిరివికాసం పథకం కింద మండలంలోని పీర్యతండాకు 12 బోరుబావులు మంజూరు కావడంతో ఆదివారం సర్పంచ్‌ లచ్చనాయక్‌ ప్రారంభించారు. ప్రభుత్వం పంచాయతీ పరిధిలోని 12 మంది రైతులకు గిరివికాసం పథకం కింద 12బోర్లు మంజూరు చేసిందని తెలిపారు. దీంతో రైతుల పొలాల్లో బోర్లు వేస్తున్నట్లు సర్పంచ్‌ చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్‌ లక్ష్మణ్‌, తండావాసులు, రైతులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



బోనాలు తీస్తున్న భక్తులు



కౌడిపల్లి(నర్సాపూర్‌): తునికి నల్లపోచమ్మదేవి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్‌): మండల పరిధిలోని తునికి శ్రీనల్లపోచమ్మదేవి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం ఆలయం ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు శివ్వప్ప, రాజేశ్‌ అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, పూజలు చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. డప్పు చప్పుళ్ల, శివసత్తుల పూనకాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. పలువురు భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించడంతో పాటు వాహనాలకు పూజలు చేశారు. భక్తులకు మంచినీరు, వసతితో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ జూనియర్‌ అసిస్టెంట్‌ వెంకట్‌రెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఇతర సిబ్బంది పర్యవేక్షించారు.

చిలప్‌చెడ్‌(నర్సాపూర్‌): చాముండేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని ఆలయ అర్చకులు తెలిపారు. ఆదివారం మండలంలోని చిట్కుల్‌ శివారులో మంజీరా తీరాన వెలసిన చాముండేశ్వరి అమ్మవారికి ప్రీతికరమైన కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రదక్షిణలు చేసి, ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అర్చకులు తీర్థ, ప్రసాదాలు వితరణ చేశారు.



చాముండేశ్వరి ఆలయంలో..

అలరించిన కలం స్నేహం కవి సమ్మేళనం

మెదక్‌ మున్సిపాలిటీ: పట్టణంలోని వెంకట్రావ్‌ నగర్‌ కాలనీలోని ఆదివారం సిద్దార్థ పాఠశాల ఆవరణలో కౌన్సిలర్‌ సమియొద్దీన్‌ ఆధ్వర్యంలో కలం స్నేహం ఆవిర్భావ సభ కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్‌ మున్సిపల్‌ చైర్మన్‌ తోడుపునూరి చంద్రపాల్‌ విచ్చేసి ప్రసంగిస్తూ తన చిన్న తనంలో స్నేహితుల మధ్య బంధాన్ని కొనసాగించడానికి కలం స్నేహం ఎంతో ఉపయోగపడేదన్నారు. కలం స్నేహం రాష్ట్ర అధ్యక్షుడు, సంగీత దర్శకుడు గోపాల్‌ ఆచార్య మాట్లడుతూ.. మహిళలో సాహిత్య కలను వెలికితీసి వారిని అత్యుత్తమ స్థానంలో నిలబెట్టడం ఈ సంస్థ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కౌన్సిలర్‌ సమియొద్దీన్‌ మాట్లాడుతూ.. మహిళా మణుల సంతోషం కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తూ వారికి ఎల్ల వేళలా ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. అనంతరం కలం స్నేహం కార్యవర్గం మున్సిపల్‌ చైర్మన్‌ చంద్రపాల్‌, కౌన్సిలర్‌ సమియొద్దీన్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కవులు వినిపించిన కవితలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు రాధ, కుసుమ, జిల్లా అధ్యక్షురాలు కొండన్‌ సరళ, గీతశ్రీ, కానుగు రాధిక, అంజలి, సిటిపల్లి కవిత, ఇతర జిల్లా కవులు, గాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్‌ చైర్మన్‌ చంద్రపాల్‌

విజేతలకు బహుమతుల అందజేత

మనోహరాబాద్‌(తూప్రాన్‌): కుంగ్‌ఫూ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జెడ్పీ చైర్‌పర్సన్‌ హేమలత ఆదివారం బహుమతులు అందించారు. మండల కేంద్రమైన మనోహరాబాద్‌లో ఇంటర్‌ స్కూల్‌బెల్ట్‌ గ్రేడింగ్‌ టెస్ట్‌ (కుంగ్‌ఫూ) నిర్వహించారు. ఈపోటీల్లో గెలుపొందిన బాల్యంస్కూల్‌(దండుపల్లి), రిషిమెమోరియల్‌, బ్రీలియంట్‌ స్కూల్‌ (చేగుంట) జెడ్పీహెచ్‌ఎస్‌ కానుకుంట క్రీడాకీరులకు జెడ్పీచైర్‌పర్సన్‌ క్యాంపు కార్యాలయం వద్ద బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్‌ మాస్టర్‌ సంజీవ, మాస్టర్‌లు శ్రీనివాస్‌, సంతోష్‌, ప్రవీణ్‌, ప్రభాకర్‌, మహేశ్‌ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న జెడ్పీచైర్‌పర్సన్‌ హేమలత

ఆలయ నిర్మాణానికి విరాళం

శివ్వంపేట(నర్సాపూర్‌): మండలంలోని అచ్చంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్‌ ఆలయానికి శివ్వంపేట జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా రూ.30 వేల విరాళం అందజేశారు. అందుకు సంబంధించి నగదును ఆలయ నిర్వాహకులకు ఆదివారం శివ్వంపేటలో అందజేశారు. ఆలయ నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. అల్లిపూర్‌ గ్రామానికి చెందిన గుమ్ముల పోచయ్య, మణెమ్మలు అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను పరామర్శించి రూ. 5 వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృపాచారి, బిక్షపతి, శంకర్‌, పోచగౌడ్‌, కొండల్‌ తదితరులు ఉన్నారు



విరాళం అందిస్తున్న జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మెదక్‌ మున్సిపాలిటీ: పట్టణంలోని గుల్షన్‌ క్లబ్‌లో రెంజుకి షోటోకాన్‌ స్పోర్ట్స్‌ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కరాటే బెల్ట్‌ ఎగ్జామ్‌ నిర్వహించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను రెంజుకి షోటోకాన్‌ స్పోర్ట్స్‌ కరాటే అకాడమీ ఆఫ్‌ ఇండియా ఫౌండర్‌, డైరెక్టర్‌ నగేష్‌ మాస్టర్‌ బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరాటే నేర్చుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. ప్రభుత్వం ప్రతి స్కూల్‌లో కరాటేను ప్రవేశపెట్టాలని కోరారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్‌ దినకర్‌, పరుశురాం, నితన్య సిరి, విమల్‌ నాగ్‌, ప్రణయ్‌, మణికంఠ, అబ్దుల్లా, ఐశ్వర్య, విదాత్రి, అఖిల్‌, స్వరూప్‌, ఇలియజ్‌ పాల్గొన్నారు.



బెల్టులు సాధించిన విద్యార్థులు

కొనసాగుతున్న స్వచ్ఛభారత్‌

తూప్రాన్‌: మండలంలోని మల్కాపూర్‌ ఆదర్శ గ్రామంలో ప్రతీ ఆదివారం నిర్వహించే స్వచ్ఛభారత్‌ కార్యక్రమాన్ని 2వ వార్డులోని 5వ బ్లాక్‌లో గ్రామస్తులు నిర్వహించారు. ఈ సదర్భంగా పరిసర ప్రాంతాలను, సీసీ రోడ్లను శుభ్రపరిచారు. అలాగే చెట్లకు పాదులు చేశారు. గ్రామంలో ఇప్పటివరకు నిరంతరాయంగా 352 వారాలుగా స్వచ్ఛభారత్‌ చేపడుతున్నామని ఉపసర్పంచ్‌ ఆంజనేయులు గౌడ్‌, బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకులు మన్నే నవీన్‌ యాదవ్‌, పాప నర్సింలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మేకిన్‌ యువత, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

మనోహరాబాద్‌(తూప్రాన్‌): మండలంలోని కూచారం గ్రామంలో నేచర్‌ ఐకాన్‌ యూత్‌ ఆధ్వర్యంలో ఆదివారం 258వ స్వచ్ఛభారత్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిత వనం పార్కులో స్వచ్ఛభారత్‌ నిర్వహించి, బుద్ధ విగ్రహం వద్ద పిచ్చిమొక్కలు తొలగించి మొక్కలకు నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో యూత్‌ సభ్యులతో పాటు గ్రామ విద్యార్థులు పాల్గొన్నారు.



తూప్రాన్‌: మల్కాపూర్‌లో..



మనోహరాబాద్‌(తూప్రాన్‌): పిచ్చిమొక్కలు తొలగిస్తున్న ఐకాన్‌ యూత్‌ సభ్యులు

దీక్షలో రామాయంపేట నాయకులు



దీక్షలో పాల్గొన్న రామాయంపేట కాంగ్రెస్‌ నాయకులు

రామాయంపేట(మెదక్‌): ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఒకరోజు దీక్షలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వెంట రామాయంపేట నాయకులు పాల్గొన్నారు. బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్‌ కమిటీ అధ్యక్షురాలు బండారి రాజేశ్వరి, లక్ష్మాపూర్‌ ఎంపీటీసీ నాగులు, మండల కాంగ్రెస్‌ ఉపాధ్యక్షుడు అల్లాడి వెంకటి, బండారి కిషన్‌, ఇతర నాయకులు చాకలి వెంకటి, సహదేవ్‌, శ్రీకాంత్‌రెడ్డి దీక్షలో పాల్గొన్నారు.

పరామర్శ



బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న వెంకట్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్‌): మండలంలోని మక్కరాజీపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన మల్లా రాంరెడ్డి కుటుంబీకులను రెడ్డి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులకు సానుభూతిని ప్రకటించి, అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు మధుమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



ఎల్‌ఓసీని అందిస్తున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌

టేక్మాల్‌(మెదక్‌): అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న టేక్మాల్‌ మండలం, కాద్లూర్‌ గ్రామానికి చెందిన కుసంగి మల్లేశం కుమారుడు కార్తీక్‌కు సీఎంఆర్‌ఎఫ్‌ నుంచి మంజూరైన రూ.2లక్షల ఎల్‌ఓసీని అందోల్‌ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ ఆదివారం అందజేశారు. ఇందులో నరేష్‌ చారి, మహేశ్‌ ఉన్నారు.

కాంగ్రెస్‌ నిరసన దీక్షకు తరలిరండి

చిన్నశంకరంపేట(మెదక్‌): కాంగ్రెస్‌ నాయకుడు రాహుల్‌గాంధీపై వేసిన అనర్హత వేటుపై మెదక్‌ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించే నిరసన దీక్షకు మండలంలోని కాంగ్రెస్‌ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని చిన్నశంకరంపేట మండల కాంగ్రెస్‌ అధ్యక్షుడు పోతరాజ్‌ రమణ కోరారు. మెదక్‌లోని ఫోస్ట్‌ ఆఫీస్‌ చౌరస్తాలో నిర్వహించే నిరసన దీక్షకు కాంగ్రెస్‌ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో నిరసన దీక్షకు హాజరుకావాలని కోరారు.

ఘనంగా వెంకటేశ్వరుడి కల్యాణోత్సవం

ఉత్సవాల్లో అందోల్‌ ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌

టేక్మాల్‌(మెదక్‌): మండల కేంద్రం టేక్మాల్‌లో మండలంలోని తంప్లూర్‌ గ్రామానికి చెందిన కొండ మురళి దంపతుల ఆధ్వర్యంలో వెంకటేశ్వరుడి కల్యాణోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు తొగుట పీఠాధిపతి మాధవానంద స్వామి హాజరై, భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరు సన్మార్గంలో నడవాలని తెలిపారు. అనంతరం భక్తులు స్వామి వారి పాదపూజ చేశారు. కల్యాణోత్సవంలో అందోల్‌ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు, మాధవానంద స్వామి ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం తంప్లూర్‌ గ్రామానికి చెందిన మురళి ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. వేడుకలో భాగంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, కోలాటం ఆడారు. నిర్వాహకులు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు వీరప్ప, నాయకులు అడివప్ప, మోహన్‌, శంకర్‌రావ్‌, రాజయ్య, సిద్ధయ్య, చింతరవి, అవినాష్‌, మల్లేశం, మాణిక్యం, గోపాల్‌ తదితరులు ఉన్నారు.



టేక్మాల్‌లో వెంకటేశ్వరుడి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

కనులపండువగా నల్లపోచమ్మ జాతర

నర్సాపూర్‌ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్‌): మండల పరిధిలోని ఎదుల్లాపూర్‌ గ్రామంలో నల్ల పోచమ్మ జాతర మహోత్సవం కనుల పండువగా నిర్వహించారు. మూడు రోజుల పాటు చేసే ఉత్సవాల్లో భాగంగా రెండోరోజు ఆదివారం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, బోనాలు, పోతరాజుగావు, అగ్నిగుండం, తొట్టెల ఊరేగింపు నిర్వహించారు. జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ప్రజాప్రతినిధులను సన్మానించారు. భక్తులకు ప్రముఖ వ్యాపారి మల్లారెడ్డి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, సర్పంచ్ కీర్తన, ఆత్మకమిటీ చైర్మన్‌ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు రమణగౌడ్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ వెంకట్‌రామిరెడ్డి, వైస్‌ చైర్మన్‌ వేణుగోపాల్‌రెడ్డి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి హన్మంత్‌రావు, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మహిపాల్‌ రెడ్డి, బీఆర్‌ఎస్‌ నాయకులు కల్లూరి వెంకటేష్‌, ముత్యాలు, శ్రీనివాస్‌గౌడ్‌, వెంకటేష్‌, సునందరెడ్డి, నారాయణరావు, వెంకట్‌రెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

విద్యావ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వం చర్యలు



ఎమ్మెల్సీ యాదవరెడ్డిని సన్మానిస్తున్న పాఠశాల డైరెక్టర్లు స్వరూప్‌రెడ్డి, వినీత



నృత్యం చేస్తున్న విద్యార్థులు

తూప్రాన్‌: రాష్ట్రంలో విద్యావ్యవస్థ పటిష్టత కోసం రాష్ట్ర సీఎం కేసీఆర్‌ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఐడియాల్‌ హైస్కూల్‌ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు బి.స్వరూప్‌రెడ్డి, వినీత ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులను ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలు స్థాపించి మెరుగైన విద్యాను అందిస్తున్న విషయం వివరించారు. విద్యార్థులు సైతం సాంకేతికతను అందిపుచ్చుకొని నైపుణ్యత చాటితే వారికి ఉజ్వల భవిష్యత్‌ ఉందన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ రవీందర్‌గౌడ్‌, కౌన్సిలర్లు, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌ తరలిన కాంగ్రెస్‌ నాయకులు

మెదక్‌జోన్‌: దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నియంతృత్వ పాలన సాగిస్తున్నాడని, టీపీసీసీ ప్రతినిధులు మ్యాడం బాలకృష్ణ, చౌదరి సుప్రభాత్‌రావు అన్నారు. ఏఐసీసీ నాయకుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఆదివారం గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్‌ రేవంత్‌రెడ్డి చేపట్టిన దీక్షకు మెదక్‌ నుంచి కాంగ్రెస్‌ నాయకులు తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో టీపీసీసీ నేతలు బాలకృష్ణ, సుప్రభాత్‌రావు, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, హాఫీజుద్దీన్‌, నాయకులు శంకర్‌, సత్యనారాయణ గౌడ్‌, ఎంపీటీసీలు శివ కుమార్‌, ప్రసాద్‌ గౌడ్‌, నాగులు, తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్‌): హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో నిర్వహించిన నిరసన దీక్షకు తరలిన వారిలో మండల వైస్‌ ఎంపీపీ సత్యనారాయణగౌడ్‌, ఎంపీటీసీలు శివకుమార్‌, ప్రసాద్‌గౌడ్‌, ఓయూ జేఏసీ నాయకుడు మోహన్‌నాయక్‌, రవినాయక్‌ తదితరులు ఉన్నారు.



మెదక్‌జోన్‌: హైదరాబాద్‌ తరలివెళ్లిన కాంగ్రెస్‌ నాయకులు

వైభవంగా ముత్యాలమ్మ దేవాలయ వార్షికోత్సవం



బోనాలు ఊరేగిస్తున్న భక్తులు



సామూహిక కుంకుమార్చన చేస్తున్న మహిళలు

కొల్చారం(నర్సాపూర్‌): మండలంలోని సంగాయిపేట గ్రామంలో ముత్యాలమ్మ దేవాలయ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమైన ఉత్సవాల్లో మంజీరా జలాలను తీసుకొచ్చి అమ్మవారికి అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి, సామూహిక కుంకుమార్చన చేశారు. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం



మాట్లాడుతున్న చైర్మన్‌ రవీందర్‌గౌడ్‌

తూప్రాన్‌: మండల కేంద్రంలోని పురాతన రామాలయంలో ఉత్సవాలు ఈ నెల 28 నుంచి ఏప్రిల్‌ 7 వరకు నిర్వహించేందుకు మున్సిపల్‌ చైర్మన్‌ రవీందర్‌గౌడ్‌ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌ కార్యాలయంలో పట్టణంలోని ప్రముఖులు, పురోహితులు, కౌన్సిలర్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ నెల 30న మధ్యాహ్నం 12:05నిమిషాలకు శ్రీ సీతారాముల కల్యాణం, ఏప్రిల్‌ 07న శుక్రవారం రోజున రథోత్సవం, స్వామి వారికి చక్రస్నానం ఉంటాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.